తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
24 మార్చి 2024
పేజీలు : 08
Follow :




# భగత్ సింగ్‌కి భారత రత్న ప్రకటించాలి

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చించాలి

- భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం అమలు చేయాలి
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి
- భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**బోడుప్పల్-జనంసాక్షి :** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయి, భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతం లోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే మిగతా 5లో..



## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**యాచారం, మార్చి 23 (జనం సాక్షి):** యాచారం మండల కేంద్రంలోని తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం రథోత్సవాలు కనుల పండుగగా నిర్వహించారు. రథోత్సవాలకు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉత్సవమూర్తులను రథంలో మంగళ వాయిద్యాలు, నృత్యాలు నడుమ భక్తులు ప్రజలు స్వామివారిని స్మరించుకుంటూ తిరుమల గుట్ట నుంచి యాచారం అన్ని వీధుల్లో ఊరేగించారు. ప్రధాన వీధుల గుండా ఉత్సవ మూర్తుల ఊరేగింపును ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు అనంతరం భక్తులకు మైసమ్మ వద్ద వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జాబ్ మేళాలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళాలు

### అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

**కీసర, మార్చి 23 (జనంసాక్షి):** ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీలో పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు ఉద్యోగ అవకాశాల కోసం నాగారంలోని ఎంవైఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది. ఆదాబ్ హైదరాబాద్ ఎడిటర్ వీరమళ్ల సత్యం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జాబ్ మేళా విజయవంతం కావడానికి సహకరించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డికి బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉద్యోగాల కల్పన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో మహిళలు ఉద్యోగ అవకాశాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్‌లు పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అన్నంరాజు సురేష్, సతీష్ గౌడ్, మంచాల ప్రవీణ్ కుమార్, చిన్నా (నర్సింగ్ రావు), సన్నీ యాదవ్, బ్లూ ఓషియన్ ప్రతినిధులు సుబ్బారావు, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు రామకృష్ణ, కృష్ణ, భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం తలకొండపల్లి

# మండల కమిటీ నియామకం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



**తలకొండపల్లి మార్చి 23(జనంసాక్షి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి చెరుకు మణికంఠ సూచన మేరకు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం బీసీ సంక్షేమ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుజ్జారి రాఘవేందర్,మండల ఉపాధ్యక్షులుగా తిరుమణి యాదయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శులుగా గోద నర్సింహాగౌడ్, అధికార ప్రతినిధిగా గంగనామోని రవీందర్ యాదవ్, ప్రచార కార్యదర్శులుగా కాకి నరేష్ ముదిరాజ్,రావిచేడ్ స్వామి గౌడ్,సోషల్ మీడియా ఇన్చార్జులుగా కాగుల కుమార్ యాదవ్, రావిచెడు స్వామి గౌడ్,లను నియమించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎన్నికైన మండల కార్యవర్గాన్ని అభినందించారు. నూటికి 60 శాతం ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక ఎన్నికల్లో 27% ఉన్న రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికైన మండల నూతన కార్యవర్గం బీసీలను సంఘటితం చేసి మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠ,బిసి సంక్షేమ సంఘం నాయకులు రాజు నేత,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్,కుమ్మరి శంకర్,చంద్రన్న, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, మాజీ ఎంపీటీసీ రవి, మల్లేష్, జంగయ్య, సి.హెచ్. విష్ణువర్ధన్ యాదవ్, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండలంలో వేరువేరు సంఘటనల్లో గొర్రెలు,గేదె మృతి


5

## దుద్యాలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం

### హాజరైన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య


5

# మాజీ ఎంపీటీసీ సరిత మరణం పార్టీకి తీరని లోటు

- గార్లపాటి సరిత మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి మార్చి 23(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ గార్లపాటి సరిత అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర మిషన్ భగీరథం మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,గార్లపాటి సరితమ్మ భౌతికదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భర్త గణేష్ గుప్తాను పరమార్శించి మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే,మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఖానాపూర్ ఎంపీటీసీగా గెలుపొంది గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు.చిన్న వయసులోనే ప్రజా ప్రతినిధిగా గెలుపొంది గ్రామ ప్రజల మనసులు చురగొన్న మంచి నాయకురాలు అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.గ్రామంలో ఒక మంచి మహిళ నాయకురాలిని కోల్పోయిందని గ్రామానికి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది ఫౌండేషన్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,దేవిద్రే,రేణు రెడ్డి,మాజీ సర్పంచ్లు,కాడమౌని శ్రీశైలం, లక్ష్మీ నరసింహ రెడ్డి,వెంకట్రాంరెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అలిండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**మొయినాబాద్ మార్చి23(జనం సాక్షి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పేదల ప్రక్షాళన ఉండి పోరాడుతూ బోధించు! సమీకరించు!! పోరాడు!!! నినాదంతో యువకులను చైతన్యపరుస్తూ సమాజంలో కత్తి కంటే పదునైనటువంటి ఆయుధం జ్ఞానం అని ఆ దిశగా ప్రతి యువత ముందుకు సాగాలని మొయినాబాద్ మున్సిపాలిటీలో ఆదివారం నాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇందులో భాగంగా గ్రామ పెద్దల జి. వరప్రసాద్ జి. ప్రమోద్ పీ పరమేష్ జి. శ్రీకాంత్ డి. శ్రీకాంత్, కే శ్రీనివాస్ డి. ప్రదీప్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా డి. మహేష్ ఉపాధ్యక్షులుగా కే ఆనంద్ జనరల్ సెక్రెటరీగా డి. ప్రదీప్ జాయింట్ సెక్రటరీగా డి. అంకిత్ కోశాధికారిగా కే. శాంతి కుమార్ అడ్వైజర్సగా జి శ్రీకాంత్, కే.శ్రీనివాస్ జి. ప్రమోద్ డి.జి వరప్రసాద్ డి. శ్రీకాంత్ పి.పరమేష్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

### చేవెళ్ల ఎంఈవో పురందాస్



**చేవెళ్ల,మార్చి 23 (జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని చేవెళ్ల ఎంఈవో పురందాస్, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. చేవెళ్ల ష్టణ కేంద్రంలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... చదువుతోనే సామాజంలో మంచి గుర్తింపు ఉంటుంచన్నారు. మారుతున్న కాలనికి అనుగుణంగా విద్యార్థులు ముందుకుసాగాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండి చదువులలో బాగా రాణించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యవిదానం అమలు చేస్తుందన్నారు. విద్యార్థులు భాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. అంతకు ముందు పాఠశాల కరెస్పాండెంట్ మోహనాచారి, ప్రిన్సిపాల్ సునితారెడ్డిలు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో విద్యా సంవత్సరంలో పాఠశాలలో నూతన విద్యా విధానాలకు నాంది పలకబోతున్నామని చెప్పారు. అనంతరు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై శీరిష, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా భాజపా నూతన అధ్యక్షునికి సన్మానం



**రాజేంద్రనగర్, మార్చి 23(జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా భాజపా నూతన అధ్యక్షునిగా పి.రాజగోపాల్ గౌడ్‌ను ఆదివారం ఆయన నివాసంలో రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అడికె రాజు ఆధ్వర్యంలో స్థానిక భాజపా నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే 2009లో బిజెపి అభ్యర్థిగా రాజేంద్రనగర్ అసెంబ్లీలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేశారని గుర్తు చేశారు. అధ్యక్షులు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపికి రంగారెడ్డి జిల్లాలో మంచి భవిష్యత్తు ఉందని పార్టీ బలోపేతం కోసం పార్టీలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్‌పల్లి భాజపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.




## నిమ్స్ అడ్మినిస్ట్రేషన్ విభాగం మొదటి పూర్వ విద్యార్థుల సమావేశం

ఖైరతాబాద్, మార్చి 23 (జనం సాక్షి) : ఆరోగ్య సంరక్షణ పరిపాలన విద్యలో 35 ఏళ్ల అత్యుత్తమ ప్రతిభను గుర్తుచేసుకుంటూ, నిమ్స్ హాస్పిటల్ హా స్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆదివారం ఆసుప త్రి లెర్నింగ్ సెంటర్‌లో పూర్వ విద్యార్థుల సమావే శాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్య క్రమంలో దేశ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ రంగం లో కీలక పరిపాలనా పదవులను నిర్వహిస్తున్న 100 మందికి పైగా ప్రముఖ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా విధాన రూపకల్పన మరియు ఆరోగ్య సంరక్షణ పంపిణీ వ్యవస్థలను మెరుగు పరచడంలో ముందుకు సాగిన ఆరోగ్య సంరక్షణ నిర్వాహకులను తయారు చేయడంలో శాఖ వారసత్వాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమా నికి మాజీ వైద్య సూపరింటెండెంట్లు డాక్టర్ పులి జాల సత్యనారాయణ, డాక్టర్ ఇందిరా వెంకట్రా మన్, ఇతర సీనియర్ అధ్యాపకులు హాజరయ్యా రు. ఈ పునః కలయిక నెట్‌వర్కింగ్, జ్ఞాన మార్పిడి , ఆరోగ్య సంరక్షణ పరిపాలనలో ఉద్భవిస్తున్న ధోరణులపై చర్చలకు వేదికను అందించింది. మెడి కల్ సూపరింటెండెంట్, ప్రొఫెసర్, హాస్పిటల్ అడ్మిని స్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ నిమ్మ సత్యనారాయ ణ, అదనపు ప్రొఫెసర్లు, అదనపు ప్రొఫెసర్లు, మెడి కల్ సూపరింటెండెంట్లు డాక్టర్ ఎన్.లక్ష్మీ భాస్కర్ మరియు డాక్టర్ కెవి.కృష్ణారెడ్డి, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రాకేష్ నరిమేటి, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ చరణ్ రాజ్ మేడే, డిపార్ట్మెంట్ భవిష్య త్తు కోసం తమ దార్శనికతను పంచుకున్నారు, అదే సమయంలో ఆరోగ్య సంరక్షణ నిర్వహణ పద్ధతులను అభివృద్ధి చేయడంలో దాని పూర్వ విద్యార్థులు చేసిన గణనీయమైన కృషిని ప్రశం సించారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశం విజ యవంతంగా నిర్వహించడంలో డిపార్ట్మెంట్ యొక్క ఆర్.ఎం.ఓలు కీలక పాత్ర పోషించారు. 35 ఏళ్ల ఈ విభాగం ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవ స్థల యొక్క అభివృద్ధి చెందుతున్న సవాళ్లను ఎ దుర్కోవడానికి సన్నద్ధమైన తదుపరి తరం ఆరోగ్య సంరక్షణ నిర్వాహకులను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది.

## రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధులను వెంటనే అమలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య



చేవెళ్ల,మార్చి 23 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వము రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి అధ్యక్షతనలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామకృష్ణారెడ్డి హాజరైనారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రామ్ రెడ్డి జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమి కోసం భక్తి కోసం వెట్టిచాకిరి రద్దుకై ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ రద్దుకై జాగిరిదారి విధానాన్ని నిజాం నిరంకుశ పాలనను తుద ముట్టించడానికి జరిగిన వీరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో అగ్రగామి పాత్ర వహించిన వీరులు రైతులు అని కొనియాడారు. స్వామినాథన్ కమిటీ అదనంగా 50% జోడించి మద్దతు ధరలను నిర్ణయించాలని రైతుల రుణమాఫీ చేయాలని రైతు వ్యతిరేక కేంద్ర వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని సుదీర్ఘంగా 16 నెలల పాటు నిరంతరంగా ఢిల్లీ సరిహద్దులను మూసివేసి చలిలో ఎండలో సాగించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వము మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందన్నారు. ఇది రైతుల ఘనవిజయమని తెలిపారుదేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులపై కార్మికులపై కర్షకులపై దాడులు పెరిగాయని దోపిడీ కూడా పెరిగిందన్నారు. మోడీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లల్లో రాయితీలు ప్రకటిస్తూ పేద ప్రజలపై పన్నుల భారం మోపడం సరి కాదన్నారు. రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 25 26 27 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా 21 మందితో రంగారెడ్డి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులుగా రామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులుగా మాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభు లింగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామకృష్ణ, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి యం సత్తిరెడ్డి, మొయినాబాద్ సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, చంద్రశేఖర్, శివుడు, ఒగ్గు సత్యనారాయణ, వెంకటయ్య, మోహన్ రెడ్డి, చంద్రకళ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.






# నిరాశ్రయులు, అనాథలు, సంచారజాతుల కోసం..


### "స్కై" 273వ అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద దయనీయ స్థితులలో అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులు, సంచారజాతులు అనేకులు జీవనం సాగిస్తున్నారు. నిలువ నీడ లేక ఎండాకాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆదరించేవాళ్ళు కరువై బంధాలకు దూరమై చావుకు, బ్రతుకుకు మధ్యలో ఉగిసలాడుతున్నారు.

మహానగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న ఈ అభాగ్యులకు ఒక్కపూటైనా ఆకలి తీర్చాలనే ప్రయత్నంతో హైదరాబాద్ నగర విధుల్లో వాహనలపై సంచరిస్తూ ఆహారం అందించి ఆకలి తీర్చే ప్రయత్నం చేసాము. క్రమం తప్పకుండా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమము నేటికీ 273వ అన్నదాన కార్యక్రమాలు పూర్తి చేసాము. ప్రభుత్వము మానవతాదృక్పదంతో స్పందించి నగర శివారులలో స్థలం కేటాయించి సహకారం అందిస్తే అభాగ్యుల ఒదరికి నూతన జీవితాన్ని అందించే ప్రణాళికను చేపట్టగలము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు ఆంజనేయులు, అఖిల్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# అప్ప జంక్షన్ వద్ద కారుటైరు పేలి పోవడంతో వ్యక్తి మృతి





**రాజేంద్రనగర్, మార్చి 23( జనం సాక్షి) :** కారు టైరు అకస్మాత్తుగా పేలడంతో అదుపు తప్పిన కారు మరో కారును ఢీకొట్టడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, అందులోని ఐదుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగింది. నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం క్యాబ్ డ్రైవర్గా ఆనంద్(34) వృత్తి కొనసాగిస్తూ అప్పా జంక్షన్ నుండి గచ్చిబౌలికి మహీంద్రా ఎపి 27 టివై 8227 నడుపుతున్నాడు. ఆయన అప్పా టోల్గేట్ నార్సింగి టోల్ గేట్ మధ్య ప్రయాణిస్తుండగా వాహనం టైర్ ఒకటి ఆకస్మాత్తుగా పగిలి వాహనం అదుపు తప్పి పడిపోయింది. ఫలితంగా, ఓఆర్ఆర్లో మరో లేన్లోకి దూసుకెళ్లి, టాటా సఫారీని టీఎస్ 01 ఎఫ్జి 5246 కారును ఢీకొట్టింది. దీంతో కె. ఆనంద్ అక్కడికక్కడే మృతి చెందగా, టాటా సఫారీలో ప్రయాణిస్తున్న 5గురు గాయపడి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు సంబరాలు



**మోమిన్ పేట మార్చి 23 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2002-2003 మొదటి బ్యాచ విద్యార్థులు 22 ఏళ్లు పూర్తి కావడంతో కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు నాగిరెడ్డి. కృష్ణయ్య, విద్యార్థులు నర్సింలు, కృష్ణ. రమేష్, ప్రసాద్ ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. పాఠశాల ఆవరణలో ఎంఈఓ మల్లేశం. పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు విద్యార్థులు జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు పూర్వపు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చదువు నేర్పిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకుంటూ ఆనందంగా కొనసాగాయి. ఈ సందర్భంగా పూర్వ ప్రధాన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువాలతో మెమొంటోలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతీకావానితునిగా ఎంఈఓ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు డా బ్రహ్మంచారి, వెంకట్ రెడ్డి. వెంకటయ్య, రత్నం, ప్రకాశం, మాణిక్యాలరావు, శ్రీనివాస్ జోషి, లీలారాణి, విద్యార్థులు అస్లాం, గోవర్ధన్, అలివేలు, సంగీత, సులోచన, ధనలక్ష్మి, వరలక్ష్మి, శకుంతల, చిన్నమ్మ, సురేష్, మోహన్, గిరి సింగ్, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**శామీర్పేట,(జనం సాక్షి) :** అలనాటి చిలిపి ఆటలు, పాటలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ సమ్మేళనానికి తూంకుంట పరిధి లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004-05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు నాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అంతా కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మీ, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ జన్మదిన వేడుకలు

### కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్

**కడ్తాల్ మార్చి 23 (జనంసాక్షి):** కడ్తాల్ మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బస్టాండ్ ఆవరణంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి ఒకరుకి ఒకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ సెల్ ఛైర్మన్ పోతుగంటి శంకర్,గిరిజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్,ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్,ఈ రెడ్డి యాదగిరి రెడ్డి రెడ్డి, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు కంబాల రామకృష్ణ ,నాయకులు లక్పతి నాయక్,కల్వకుర్తి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాబుద్దిన్, ఈర్లపల్లి మల్లేష్, కొత్తపేట్ శ్రీను, ఇమ్రాన్ బాబా, చేరిపోటి రామస్వామి, శ్రీశైలం, ముత్తి రేణు, శివ, మహేష్, సభవత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### సురంగల్లో అంగరంగంగా

# వైభవంగా శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి బోనాల



**మొయినాబాద్ మార్చి 23 (జనంసాక్షి):** మండల మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ లో గత రెండు రోజులుగా శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మించి ఏడాది పూర్తయిస్తున్న సందర్భంగా ఆదివారం నాడు గొల్ల, కురుమలు అంతా కలిసి ఊర్లో పండుగ వాతావరణం ఏర్పరిచారు మల్లికార్జున స్వామి మహిమలు సురంగల్ గ్రామం పైన ఉండాలని ప్రతి మహిళ బోనమెత్తి శివసత్తులు, పోతురాజుల విన్యాసాలతో గ్రామమంతా శోభ యాత్ర కొనసాగించారు కోరుకున్న మొక్కులు తీర్చే మల్లన్న స్వామికి బోనమెత్తిన ప్రతి మహిళ ఊరు గ్రామ ప్రజలంతా బాగుండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాలాల గౌతమ్ రెడ్డి, యాదవ మహా సభ జిల్లా ఉపాధ్యక్షులు కర్రగొల్లా యాద గిరి యాదవ్, పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యాదవులు, కురుమలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాదయాత్రతో పోరుబాట

### లోతుకుంటలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

**అల్వాల్, మార్చి 23(జనంసాక్షి):** గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేనందున, ఆయనను పదవి నుంచి తొలగించి ఉపఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గవర్నర్కు మెమొరాండం ఇవ్వనున్నట్లు సిద్దిపేట డీసీసీ ప్రెసిడెంట్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, స్టేట్ మహిళా యూత్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును ఎండగడుతూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సిద్దిపేట కలెక్టరేట్ నుంచి రాజభవన్కు చేపట్టిన పోరుబాట పాదయాత్ర ఆదివారం అల్వాల్ సర్కిల్లోతుకుంట చేరుకుంది. ఈ సందర్భంగా లోతుకుంట చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నర్సారెడ్డి, అంక్షారెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికాయి. నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అంక్షారెడ్డి, "మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేరు. అసలు ఆయన ఉన్నారా? అన్న సందేహం ప్రజల్లో నెలకొంది. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభలో ప్రశ్నించాల్సిన బాధ్యత ఆయనదే. అయితే, ఆయన కనిపించకుండా పోయారు. ప్రజలకు ఈ నిజాన్ని తెలియజేయడమే మా లక్ష్యం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ లక్ష్మీ నర్సింలు గౌడ్, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, ఇతర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**




చేవెళ్ల,మార్చి 23 (జనంసాక్షి) చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విప్లవ నిప్పుకణం భగత్ సింగ్ అని కొనియాడుతూ, దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సు లో ఉరికంబాన్ని ముద్దాడి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అని అన్నారు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం దారుణంగా ఉరితీసిందని వారు మరణించిన అనంతరం యువతరం పెద్ద ఎత్తున బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ దేశంలోని పేదల బడుగు బలహీనవర్గాల కోసం భగత్ సింగ్ సుగుదేవ్ రాజ గురులు ప్రాణాలు అర్పించారని అన్నారు. తాను కలలు కన్నా స్వాతంత్రానికి విరుద్ధంగా ప్రస్తుత సమాజంలో పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ధనికులు వందల వేల కోట్లకు పడగలెత్తారని అన్నారు నాణ్యమైన విద్య వైద్యం దొరకక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని డబ్బులు ఉంటే తప్ప పేదలు చదువుకునే పరిస్థితి లేదని విద్య వైద్యం అంగడిలో సరుకుగా మారింద న్నారు. భగత్ సింగ్ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం ఇది కాదు అని అన్నారు పేదవాడికి ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, సమీర్ ,చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్, తేజ, మురారి, గాయత్రి ,శిరీష, మౌనిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి

- సిపిఎం,సీఐటీయూ ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల పిలుపు



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం,సీఐటీయూ ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల పిలుపునిచ్చారు.ఆదివారం తాండూరు పట్టణం సీతారాంపేట్‌లో స్వతంత్ర సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యావర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక తాండూర్ పట్టణం సీతారాంపేట్ లో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ఢిల్లీ నగర పురవీధుల్లో ఎర్రకాగితాలను ఎదజల్లుతూ ఇంక్విలాబ్ వర్ధిల్లాలి అనే నినాదాలతో దిక్కులుపిక్కటిల్లేలా గర్జిస్తూ, దేశ స్వాతంత్ర్యం పార్లమెంట్ లో పొగబాంబులను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుత్ ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్.రాజగురు, సుఖ్ దేవ్ లని, వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని, అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినారని, భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా, భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని,పోరాట చైతన్యాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలని అన్నారు. యువత ప్రశ్నించకుండా వారి మెదళ్లపై సామ్రాజ్యా వాద విష సంస్కృతి, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలను బలవంతంగా రుద్దారని అన్నారు. ఈ ప్రమాదం నుండి యువత బయటకు రావాలని అన్నారు, దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య,వైద్యం, ఉపాది కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు రవి సిఐటియు తాండూర్ మున్సిపల్ కాంట్రాక్టు ఓట్ సోర్సింగ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ బలరాం, రాజు, నర్సింలు రఘుపతి రాజు సిపిఎం నాయకులు ,సురేష్ గోపాల్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19వ ఉచిత మెడికల్ క్యాంపు

**అల్వాల్, మార్చి 23(జనంసాక్షి):**
సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరిజన బస్తిలో 19వ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సిపాలి మహమ్మద్ అబ్దుల్ హలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌందర్యేషన్, కేశవరావు, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, సూర్య ప్రకాష్, రావు రెడ్డి, రామచంద్రయ్య, రమేష్, బిక్షపతి, వెంకటనారాయణ, జాజుల బాలయ్య, సిపి శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ మెడికల్ క్యాంపులో వృద్ధులు, నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంఘం ప్రతినిధులు, వైద్య బృందాన్ని స్థానికులు అభినందించారు.

# గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్




**మల్కాజిగిరి, మార్చి 23 (జనంసాక్షి) :** స్వాతంత్ర సమర యోధుడిగా, గొప్ప విప్లవకారుడిగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య గౌడ్ పేర్కొన్నారు. సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి మండల సహా కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య గౌడ్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతో పెళ్లగించడానికి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన వారిలో గుర్తుండిపోయే మహానుభావుడు సాహిద్ భగత్ సింగ్ అని అన్నారు. ఆయన పేరు వింటే భారతీయుల యువత రక్తం ఉద్రేకంతో ఉప్పొంగుతుందని గొప్ప విప్లవకారుడిగా స్వతంత్ర సమరయోధుడిగా చరిత్రలో ఆయన నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, రాములు, నిరంజన్ గౌడ్, అజీజ్, వెంకటేష్ గౌడ్, ప్రభాకర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ నగరి ప్రీతంకు దళిత నాయకుల శుభాకాంక్షలు



**శామీర్‌పేట, (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ నగరిగారి ప్రీతంకు దళిత నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రీతం పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రామ్ మోహన్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, శామీర్‌పేట మండలానికి చెందిన ఎం.వరుణ్ కుమార్, బి యశోధర్, హరికృష్ణ, శ్రేయోభిలాషులు, అభిమానులు ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మెదక్ పార్లమెంటు సభ్యునికి జన్మదిన శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, మార్చి22(జనం సాక్షి) :** మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు ను మణికొండ మున్సిపాలిటీ భాజపా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక భాజపా నాయకులతో కలిసి ఆయనకు ఘనంగా సన్మానించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు కె. రవికాంత్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

## నివాళులర్పించిన ప్రజాసంఘాల నేతలు



**షాద్ నగర్ (జనంసాక్షి) :** స్వాతంత్ర పోరాటంలో 23 ఏళ్ల వయసులో ఉరికంబన్ని ముద్దాడిన వీరుడు షహిద్ భగత్ సింగ్ అని ప్రజాసంఘాల నేతలు కొనియాడారు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ హాజరై ప్రసంగించారు దేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు నేటి సమాజ పరిణామ క్రమంలో యువత చెడుదారి పట్టకుండా మంచి మార్గంలో పయనించాలన్నారు. షాద్‌నగర్ ఎస్ఐ రామచంద్రయ్య డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను అర్పించారని అందులో ముఖ్యులు చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవలన్నారు విద్యతోనే పేదరికన్ని నిర్మూలించవచ్చని సూచించారు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమమని రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫరూక్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం యూటీఎఫ్ నాయకులు రవి శ్రీనివాస్ రాములు ప్రజాసంఘాల నాయకులు కురుమయ్య మందారం నర్సింలు ఈశ్వర్ శీను నాయక్ శ్రీకాంత్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 23(జనం సాక్షి) :** పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలమోని రామకృష్ణ యాదవ్, ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం, మార్చ్ 23(జనం సాక్షి)**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎన్ ఆర్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దాదాపు 25 సంవత్సరాల తరువాత అందరూ ఒకచోట ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడంతో విద్యార్థులందరూ అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ముందుగా వచ్చిన ఉపాధ్యాయులతో జ్యోతి ప్రజలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. విద్యార్థులందరూ ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. విద్యార్థులకు కూడా జ్ఞాపకలను అందజేసించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పొగాకు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1949లో ప్రారంభించారని నేను అదే పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలకు ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించి ప్రధానోపాధ్యాయుడిగా కూడా పనిచేయడం జరిగింది. రాష్ట్రంలో ఉత్తమమైన పాఠశాలలగా మన పాఠశాల నిలవడం చాలా ఆనందంగా ఉందని మన పాఠశాల రాష్ట్రంలో డిజిటల్ తరగతులు,



రోబోటిక్ లాప్స్ ఏర్పాటు చేసిన మొదటి పాఠశాలగా మన పాఠశాల నిలిచింది అనుకున్నారు. ప్రస్తుతం కూడా 550 యొక్క మంది పిల్లలు ఉన్నారని గవర్నమెంట్ పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డు పెట్టడం మనం చాలా అరుదుగా చూస్తామని అన్నారు. ఇనోవేటివ్ కార్యక్రమాల్లో భాగంగా ఆకుకూరలు పండించడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు నిజమైన ఆస్తి విద్యార్థులేనని తన విద్యార్థులు ప్రయోజకుడు అయినప్పుడే సంతోషం ఉంటుందని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పు జంగయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, స్వరూప రాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మద్భగవద్గీత పారాయణం

- శంకర్ యాదవ్ నివాసంలో ఆధ్యాత్మిక శోభ
- హాజరైన శ్రీశ్రీశ్రీ శివానందా స్వామి
- తరలివచ్చిన భక్తులు, ప్రజా ప్రతినిధులు



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఏస్టేట్ వ్యాపారి, శ్రీ సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్సన్ అధినేత బావనోళ్ల శంకర్ యాదవ్ నివాసంలో శ్రీమద్భగవద్గీత అఖండ పారాయణం వైభవంగా జరిగింది. ఆదివారం శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక పరిషత్, గీతాసత్సంగ్ సేవా సమితి సభ్యుల సమక్షంలో శ్రీమద్భగవద్గీత అఖండ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు శ్రీ రామదూత ఆశ్రమం శ్రీ నిత్యశుద్ధానంద స్వామి క్షేత్ర సంస్థాపకులు శ్రీశ్రీశ్రీ శివానంద స్వామి హాజరయ్యారు. వారి సమక్షంలో మద్భగవద్గీత పారాయణం పఠించారు. శివానంద స్వామి భగవద్గీత పర్వాలను వివరిస్తూ వాటి విశిష్ఠతను తెలిపిన తీరు అందరిని ఆధ్యాత్మిక భావాలను తట్టిలేపింది. గీతా సత్సంగ్ సమితి సభ్యులు కూడా పారాయణం చేయడంతో శంకర్ యాదవ్ నివాసంలో ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది. అంతకుముందు శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులతో పాటు తండ్రి హన్మయ్య, తల్లి, కుటుంబ సభ్యులు అఖండ పారాయణం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం, యజ్ఞాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నివాసం మార్మోగింది. అనంతరం శంకర్ యాదవ్ చేతుల మీదుగా మహాప్రసాద వితరణ చేశారు. అఖండ పారాయణ కార్యక్రమానికి నల్గొండ అడిషనల్ ఎస్పీ మధుసూదన్ రావు విశ్వం పంతుళ్లు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ బిసి జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పట్లోళ్ల నరసింహులు, హిందూ ఉత్సవ కమిటీ కార్యదర్శి నరసింహులు ,హిందూ ధార్మిక పరిషత్ సభ్యులు గాజుల బసవరాజ్, నరేందర్, పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి ,జొన్నల వినోద్ కుమార్, మనోహర్ యాదవ్, ప్రేమ్ కుమార్, బంటు మల్లప్ప, మల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, విటల్, ఓం ప్రకాష్ సోమని, కళ్యాణం చందు, ఉమా శంకర్ ,బంటారం రాములు యాదవ్, సిద్రాల శ్రీనివాస్, రజనీకాంత్, చెంగోల్ రాము, తాండూరుకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, గీతా సత్సంగ్ సేవా సమితి సభ్యులు, భక్తులు తరలివచ్చారు.




## యువ విప్లవ వీరులకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఘన నివాళి

**హయత్ నగర్, మార్చి 23 (జనంసాక్షి) :**

హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయ ప్రాంగణం లో భారత స్వాతంత్ర్య పోరాటంలో అసమాన ధైర్యం, త్యాగం ప్రదర్శించిన విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ తాపర్ ల 94వ వర్ధంతిని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ హయత్ నగర్ మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి ముఖ్య అతిథులుగా హాజరై భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాట వీరులను గౌరవించాల్సిన బాధ్యత మనందరి పై ఉంది. భగత్ సింగ్‌ను గౌరవించకపోవడం అంటే భారత స్వాతంత్ర పోరాటాన్ని అవమానించడమే. మన దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రతి వీరుడి త్యాగాల కు న్యాయం చేయగలిగితేనే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యానికి అసలైన అర్థం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈనపల్లి ఉపేందర్, వీరమల్ల శివ, జూనోతల భాను ప్రకాష్, గాలెంక కాశి, ఏఐవైఎఫ్ నాయకులు గంగరాజు, కృష్ణ, సాయి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు: అఫ్జల్ ఖాన్

శామీర్ పేట్ ( జనం సాక్షి)

భగత్ సింగ్ దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడని అఫ్జల్ ఖాన్ అన్నారు. ఆదివారం శామీర్ పేట్ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. భగత్ సింగ్ దేశ భక్తి అపారమైనదని, ఆయన తన పోరాట పటిమ తో ఆంగ్లేయుల కు చెమటలు పట్టించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు ఉద్యమించి, ఆంగ్లేయుల ను గడగడ లాడించి, ఉక్కిరిబిక్కిరి చేశారని, చివరకు భారత మాత కోసం నవ్వుతు ఉరి కుంభం ఎక్కారని ఆయన త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికి మరవరని అఫ్జల్ ఖాన్ అన్నారు. భగత్ సింగ్ ఆశయాలు మరువరాదని అఫ్జల్ ఖాన్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు పి నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహీం, అజీం, అనిల్, కిరణ్, అయాన్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కి భారత రత్న ప్రకటించాలి

నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మర్చి 23, 1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది. వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు వినోద్, రాజు, గోపి,అవినాష్, దుర్గ,హరీష్, కామేష్, ఆకాష్, రుద్ర, శివానంద, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండలంలో వేరువేరు సంఘటనల్లో గొర్రెలు,గేదె మృతి

**బొంరాస్ పేట,మార్చి 23(జనం సాక్షి):** మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామానికి చెందిన కుర్వ పెద్ద బుగ్గప్ప శనివారం రాత్రి తన గొర్రెలను తోలుకొని ఇంటికి వస్తుండగా గ్రామ శివారులోని కంచలేని ట్రాన్స్ఫార్మర్ సమీపంలో విద్యుత్ షాక్కు గురై రెండు గొర్రెలు మృతి చెందాయి. సుమారు వాటి విలువ రూ. 20 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కంచలేని ట్రాన్స్ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై గ్రామానికి చెందిన కోడి కృష్ణ గేదె మృతి చెందింది.గేదె విలువ సుమారు రూ. 30 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## దుద్యాలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం

**హాజరైన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య**

**బొంరాస్ పేట, మార్చి 23 (జనం సాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విప్లవ యోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగము యువతకు మార్గదర్శకమని భారత స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ పేరు చిరస్మరణీయమని కొనియాడారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ యోధుడు, స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ తన ప్రాణాలను అర్పించిన విప్లవ యోధుడని ఆయన ఆలోచన విప్లవ భావాజాలం ఈ సమాజానికి,నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లప్ప,చెన్నయ్య, రాములు గౌడ్, శ్రీశైలం,అశోక్,మొగులయ్య,అనిల్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మణికొండ కెసిఆర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా గంగాధర్ ఎన్నిక

**రాజేంద్రనగర్,మార్చి23(జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ కెపిఆర్ కాలనీ అసోసియే షన్ నూతన పాలకవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా ఇ. గంగాధర్‌ను పాలక సభ్యులు ఎన్నుకు న్నారు. అనంతరం షేక్ అరీఫ్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యక్షు లుగా శేషు, రాజశేఖర్, గణేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా సింహ రాజా రెడ్డి, ఉప కార్యదర్శిగా లక్ష్మి నారాయణ, రాంబాబు,కార్యదర్శిగా వేణు, సలహాదారులు గా పాలకవర్గం సభ్యులు ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ కానీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, సమస్యలపై చిన్న పెద్దా తేడా లేకుండా అందరి సలహాలు సూచనలతో ముందుకెళ్లి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి, నాయకులు సిద్దప్ప, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, శ్రీరాములు, రవికాంత్ రెడ్డి, రాజి రెడ్డి మాజీ అధ్యక్షులు రమణారెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఘనంగా కెఎల్ఎం ఆక్సివా ఫిన్‌వెస్ట్ రజతోత్సవం

**ఖైరతాబాద్, మార్చి 23 (జనం సాక్షి) :** ప్రముఖ ఎన్.బీ.ఎఫ్.సీ దాదాపు రూ.2 వేల కోట్లకు పైగా విలువ కలిగిన కెఎల్ఎం ఆక్సివా ఫిన్‌వెస్ట్ రజ తోత్సవాన్ని ఆదివారం హైటెక్ సిటీలోని హోటల్ లెమన్ ట్రీలో ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఫార్చునా ఉద్యోగుల కోసం 25వ ఉద్యో గుల సదస్సును జరుపుకుందని ఆ సంస్థ సీఈఓ మనోజ్ రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫార్చునా 25వ ఉద్యోగుల సదస్సు ను కెఎల్ఎం ఆక్సివా ఫిన్‌వెస్ట్ చైర్మన్, మాజీ భార త దౌత్యవేత్త టిపి.శ్రీనివాసన్ ఐఎఫ్ఎస్(రిటైర్డ్) ప్రారంభించినట్లు తెలిపారు. సినీ నటి నయనతా రను బ్రాండ్ అంబాసిడర్‌గా కలిగి ఉన్న ఈ కంపెనీ వెయ్యికి పైగా శాఖలతో దేశ వ్యాప్తంగా కార్య కలా పాలను నిర్వహిస్తుందన్నారు. జోనల్ మేనేజర్ బుత్రా నాగేంద్ర, రీజనల్ హెడ్స్ పాల్గొన్నారు,

## ద డ్రాప్ షార్ట్ ఫిలిం నీ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి...

**ఉప్పల్ మార్చి 23 ( జనం సాక్షి):** ఉప్పల్ లో వరల్డ్ వాటర్ డే సందర్భంగా మాయాబజార్ యూట్యూబ్ ఛానల్ వారు రూపొందించిన. ద డ్రాప్ షార్ట్ ఫిలిం నీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి , ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఇరువురు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, హీరో శివకుమార్, డైరెక్టర్ మామిడిపల్లి సంతోష్, ప్రొడ్యూసర్ గౌతమి కోలా శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.